మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 23 ఫిబ్రవరి 2025 పేజీలు 8

- సంకిరెడ్డిపల్లి దగ్గర ఏర్పాటు చేసే ఆయిల్ కంపెనీ ఆగస్టు 15 నాటికి ప్రారంభిస్తాం
- బీచుపల్లి దగ్గర కంపెనీని సైతం వినియోగంలోకి తెస్తాం
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు. దామోదరం రాజనర్సింహ. జూపల్లి కృష్ణారావు. ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ జి చిన్నరెడ్డి. ఎమ్మెల్యేలు మేఘా రెడ్డి. జి మధుసూదన్ రెడ్డిలు

# పామ్ ఆయిల్ తోటలను సాగుచేయాలి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** దేశంలో ఉన్న మంచి నూనె కొరతను అధిగమించి ఇతర దేశాలకు ఎగుమతి చేసేస్తాయికి ఎదిగేందుకు అత్యధికంగా పామాయిల్ సాగుని పెంచాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి వనపర్తి జిల్లాలో పర్యటించి దేవరకద్ర నియోజకవర్గంలోని సంకిరెడ్డి పల్లి గ్రామంలో ప్రీయునిక్ సంస్థ ద్వారా నిర్మించనున్న పాయిల్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పామాయిల్ రైతులతో ఏర్పాటు చేసిన బహిరంగసభలో వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ భారత దేశంలో ప్రజలకు అవసరమైన మేరకు వంట నూనె ఉత్పత్తి లేకపోవడం వల్ల ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామని తద్వారా మన ఫారెన్ నిల్వలు ఇతర దేశాలకు చెల్లించడం జరుగుతుం దన్నారు. దేశంలో వంతనునెల లోటు భర్తీ చేయాలంటే 70 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తక్కువ పెట్టుబడితో అత్యధిక లాభం పొందే పంట పామాయిల్ పంట మాత్రమే అని అన్నారు. పామాయిల్ సాగుకు ప్రభుత్వం ద్వారా ఎకరాకు 51 వేల సబ్సిడీ ఇస్తుందన్నారు. మొక్కల పంపిణితో మొదలుకొని డ్రిప్, 4 సంవత్సరాల వరకు అంతర్ పంట సబ్సిడీ కింది ఎకరాకు 4200 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఆయిల్ పామ్ కంపెనీ వారు రైతులతో ఒప్పందం చేసుకుని పంట చేతికి వచ్చాక నేరుగా కంపెనీ వారే కొనుగోలు చేసుకుంటారని చెప్పారు. ప్రస్తుతం పామాయిల్ గెలలు మార్కెట్ లో టన్నుకు 20,487 రూపాయల ధర పలుకుతుందనీ త్వరలోనే 25 వేలకు చేరుకుంటుందని తెలియజేశారు. ఇప్పుడు భూమి పూజ చేస్తున్న పామాయిల్ కంపెనీ. ఆగష్టు 15 నాటికి ప్రారంభోత్సవం చేస్తామని అదేవిధంగా బీచ్ పల్లి వద్ద ఉన్న వేరు సెనగ ఆయిల్ కంపెనీని మరమ్మతులు చేసి పామాయిల్ కంపెనీగా ఇదే సంవత్సరంలో ప్రారంభించుకుంటామని భరోసా ఇచ్చారు. రైతులు రాష్ట్రంలో అత్యధికంగా పామాయిల్ సాగు చేపట్టాలని రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో పామాయిల్ తోట సాగు చేయించి ప్రతి జిల్లాకు ఒక పామాయిల్ కంపెనీ స్థాపించడం ప్రభుత్వ లక్ష్యంగా ప్రకటించారు. రైతులు పంట మార్పిడి వైపు అలోంచించాలని వనపర్తి జిల్లాలో 11 వేల ఎకరాల్లో సాగుకు లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. పామాయిల్ సాగులో భారత దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలబడాలని తెలిపారు. దేవరకద్ర శాసన సభ్యులు, వనపర్తి శాసన సభ్యులు అడిగిన అన్ని అభివృద్ధి పనులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సంకిరెడ్డిపల్లి గ్రామ ప్రజలకు పామాయిల్ కంపెనీ వల్ల ఎలాంటి నష్టం జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని, అవసరం అయి వారు



మిగతా 2లో

దోమలపెంట వద్ద శ్రీశైలం ఎడమ గట్టు కాలువ

# ఎస్ఎల్‌బిసిలో ప్రమాదం

- పనులు జరుగుతున్న స్థలంలో 70 మందికి పైగా కూలీలు
- పలువురు కార్మికులకు గాయాలు
- అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టను అధికారులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలో గల దోమల పెంట వద్ద శ్రీశైలం మేడం గట్టు నుండి ఎస్ఎల్బీసీ సొరంగ మార్గం గుండా నల్గొండ ప్రాంతానికి సాగు తాగునీరు అందించా లన్న లక్ష్యంతో ప్రారంభించిన ఎస్ఎల్బి ప్రాజెక్టు పనుల్లో శనివారం ఉదయం అపశృతి చోటుచేసుకుంది గత పదివేలలో ఎలాంటి పనులు వచ్చే పట్టకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ఆ పనులను వేగం అంతం చేయాలన్న లక్ష్యంతో గత నాలుగు రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎల్బీసీ టన్నల్ పనులు తిరిగి ప్రారంభించింది. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో లైనింగ్ పనులు



మిగతా 2లో

# హైడ్రామా నడుమ కూల్చివేత

- రెవెన్యూ అధికారులు, పోలీసుల మోహరింపు
- అధికారులు ప్రజల మధ్య వాగ్వాద్వంతో అంబటిపల్లి గ్రామంలో ఉద్రిక్తత
- నోటీసులు లేకుండా రాత్రివేళల్లో కూల్చివేశారని బాదితుల ఆరోపణ







**లింగాల,మేజర్ న్యూస్:** వివాదాస్పద ప్రహరీ గోడ అక్రమ కట్టడమని తేల్చిన రెవెన్యూ అధికారులు పోలీసు బందోబస్తు మధ్య శనివారం తెల్లవారుజామున అట్టి ప్రహరీ గోడను కూల్చి వేయించడంతో అంబటిపల్లి గ్రామంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. లింగాల మండల పరిధిలోని అంబటిపల్లి అసైన్డ్ భూమి సర్వే నెంబర్ 732లో 5 ఎకరాల 29 గుంటల విస్తీర్ణంలో భూమి ఉంది. సింగిల్ విండో చైర్మన్ హన్మంత్ రెడ్డి తండ్రి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వెంకట్ రెడ్డి తన ఇంటి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం గత కొన్ని ఏళ్ల క్రితం కొనుగోలు చేసి అందులో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడంతో వివాదాస్పదంగా మారింది. ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఈనెల 18న జిల్లా సర్వే అధికారులు సర్వే చేసి కొంతమేర ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని మార్కింగ్ వేశారు. ఈనెల 20న అక్రమ ప్రహరీ గోడను కూల్చివేయడానికి పోలీస్ బలగాలతో రెవెన్యూ అధికారులు గ్రామానికి వెళ్లగా ముందస్తు సమాచారం లేకుండా సర్వే చేయడమే

మిగతా 2లో

# ఉపాధ్యాయులు నిత్య విద్యార్థిగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కాంప్లెక్స్ సమావేశాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, అక్కడిఆర్పీలతో, ఉపాధ్యా యులతో మమేకమై తరగతి మాదిరిబోధన నిషితంగా తెలుసుకున్నారు కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణ తీరు తెన్నులను గమనించి,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అకాడమిక్ లీడర్షిప్ తీసుకోవాలని విద్యార్థుల స్థాయిని బట్టి వారికి అర్థమయ్యే విధంగా బోధన జరపాలని అందుకు ఉపాధ్యాయులను సంసిద్ధులను చేయుటకు కాంప్లెక్ సమావేశాలు వినియోగించాలి అన్నారు పాఠశాల వారీగా విద్యార్థుల సామర్థ్యాలను డ్యాష్ బోర్డ్ ఆధారంగా సమీక్షించి, మెరుగైన బోధనా పద్ధతులు అమలుచేయాలని, విద్యార్థులతో మమేకమై బోధనతో పాటు వెనకబడ్డ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా ప్రత్యేక శ్రద్ధ వహిస్తు ఆంగ్లము, తెలుగు అనర్గళంగా మాట్లాడేలా విద్యార్థులను ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించి రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఆత్మవిశ్వాసంతో రాయలన్నారు మధ్యాహ్న భోజనం ఏజెన్సీ మెనూ పాఠించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసి, క్రమశిక్షణా చర్యలు తీలుకోవాలని డీ ఈఓ ను ఆదేశించారుసమీక్షలో డీఈఓ గోవిందరాజు, ఏఎమ్ఓ విద్యాసాగర్ ఎమ్ఈఓ బాలాజీ కాంప్లెక్స్ ప్రాధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
ఆదివారం
23 ఫిబ్రవరి 2025

## సనాతన ధర్మాన్ని సంస్కృతినీ పాటించాలి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్ :** సనాతన ధర్మాన్ని ఆచరించి పరి రక్షించాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉందని మాణిక్య గిరి స్వామి పండిట్ శ్రీరాములు అన్నారు శనివారం స్థానిక పళ్ళ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర జరిగిన సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత గురించి చెప్పారు, హనుమాన్ చాలీసా ప్రాముఖ్యతను గూర్చి భక్తులకు వివరించారు. ఆర్.ఎస్.ఎస్. నగర సంఘ చాలక్ డాక్టర్. మదన్ మోహన్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు కేతన్ రఘు, ప్రవీణ్ కుదుస్ శ్రీధర్,శ్రీపాద కులకర్ణి గారు,మేదరి నవీన్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, మహిళా సంఘం అధ్యక్షురాలు సౌభాగ్య బండి శివరాంరెడ్డిబజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్** ,మండల పరిధిలోని పర్దిపూర్ గ్రామంలో ని ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారము ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి పి మురళీకృష్ణ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అవరోదించాలని ఆయన తెలిపారు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ గా మేఘన డీఈవోగా భవాని ఎంఈఓ గా కృష్ణవేణి కాంప్లెక్స్ హెచ్ఎం గా నవీన్ ప్రధానోపాధ్యాయులుగా వినయ్ లు విధులను నిర్వహించారు ఉపాధ్యాయులుగా నిర్వహించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేపాల్ అభినందించారు ఈ కార్యక్రమంలో లాల్ జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయుడు గంగయ్య పర్దిపూర్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఎస్ఎల్‌బిసిలో పమ్రాదం

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతుండగా సుమారు నాలుగు మీటర్ల పరిధి వరకు ఒక్కసారి టన్నాల్ కుప్పకూలింది. టన్నల్ కుప్పకూలిన ప్రాంతంలో దాదాపు 70 మంది కార్మికుల పనిచేస్తున్నట్లు సమాచారం. అందులో ఏడుగురికి తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపిన సమాచారం. ఎస్ ఎల్ బి సి టన్నల్ కుప్పకూలిన సమాచారం తెలుసుకున్న జిల్లా అధికారులు కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్ పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అప్రమత్తమై సంఘటన స్థలానికి వైద్య సిబ్బంది ద్వారా వెళ్లి ప్రత్యేక చికిత్స అందిస్తున్నారు. విషాద తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు దోమలపెంటలోని ఎస్ ఎల్ బి సి టన్నల్ కు బయలుదేరి వెళ్లారు.

## హైడ్రామా నడుమ కూల్చివేత

(మొదటి పేజీ తరువాయి)

కాకుండా ఎటువంటి నోటీసులు లేకుండా జెసిబీ వాహనాలతో ఆకస్మికంగా వచ్చి కూల్చీవేతకు పాల్పడడం తగదని సింగిల్ విండో అధ్యక్షులు హన్మంత్ రెడ్డి ఆయన తండ్రి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు అధ్యక్షులు వెంకట్ రెడ్డి గ్రామస్తులతో కలిసి అడ్డుకున్నారు. గోడను కూల్చివేయకుండ రెవెన్యూ,పోలీసు అధికారులు వెనుతిరిగారు. పోలీస్ బలగాలతో అధికారులు గ్రామానికి వచ్చి ఎప్పుడైనా ప్రహరీ గోడ కూల్చడానికి వస్తారని గ్రహించి శుక్రవారం అర్ధరాత్రి నుండి కొంతమంది గ్రామస్తులు ప్రహరీ గోడ వద్ద కాపు కాశారు.ఎంతో హైడ్రామా నడుమ ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు మధ్య తహసిల్దార్ పాండు నాయక్ అదేశాల మేరకు ఆర్ఐ సీతారాం శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో అంబటిపల్లి గ్రామానికి విచ్చేసి ప్రహరి గోడ పోల్చివేత పనులను చేపట్టడంతో బాధితులతో కలిసి గ్రామస్థులు అడ్డుకున్నారు. ప్రజలకు అధికారులకు మధ్య వాగ్వాదం జరిగింది.దాంతో తీవ్ర ఉధృత వాతావరణం నెలకొంది. రాత్రి సమయంలో ఎందుకు కుల కూలగొడుతున్నారని బాదితులతో కలిసి ప్రజలు ప్రశ్నించారు.కనీస సమాచారం లేకుండా,నోటీసులు ఇవ్వకుండా రాత్రివేళల్లో కూల్చాల్చిన అవసరం ఏమున్నాదని సింగిల్ విండో అధ్యక్షులు హన్మంత్ రెడ్డి ప్రశ్నించారు. గ్రామంలో అనేక అక్రమ కట్టడాలు ఉన్న కేవలం తాను నిర్మించిన ప్రహరి గోడను కులగొట్టాడం ఏంటని, కనీసం మార్కింగ్ చేసి వెళ్లిన మేము కులగొట్టుకుంటాం అని చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మారకే అక్రమ కట్టడాలను కూల్చివేతలో భాగంగా ప్రహరీ గోడను తొలగిస్తున్నట్లు తాసిల్దార్ పాండు నాయక్ నచ్చచెప్పె ప్రయత్నాన్ని బాధితులు వినిపించుకోలేదు. ఎస్సై నాగరాజు అడ్డుగా వచ్చిన ప్రజలను పక్కకు జరిపించి శనివారం తెల్లవారుజామున 5 గంటల నుండి జెసిబిలతో కూల్చివేత పనులు చేపట్టి ప్రహరీ గోడను పూర్తిగా నేలమట్టం చేయించారు.

## రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం - ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి





**పాలమూరు మేజర్ న్యూస్ :** రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహబూబ్ నగర్ పట్టణం లోని విద్యుత్ భవన్ వద్ద 20 మంది రైతులకు సబ్సిడీ ద్వారా ట్రాన్స్ఫార్మర్‌లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న వేసవినిదృష్టిలో ఉంచుకొని రైతులు వేసిన పంటలు ఎండిపోరాదనే ఉద్దేశం తో విద్యుత్ అధికారులతో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్ లను ఏర్పాటు చేశామన్నారు. రైతులకు గృహ అవసరాలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు హన్వాడ మండలం లోని గొండ్యాల లో 132 కెవి సబ్ స్టేషన్, ఆరు 33/11 కెవిసబ్‌స్టేషన్లు మంజూరు చేసుకున్నా మన్నారు. ఎస్ఈ పివి రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేంకటాద్రి, ఓబిసి సెల్ రాజు గౌడ్, నాయకులు రామచంద్రయ్య, శ్రీనివాస్ యాదవ్, బుద్దారం సుధాకర్ రెడ్డి, సిరిగిరి మురళీధర్, పోతన్‌పల్లి మోహన్ రెడ్డి, ధర్మపూర్ నర్సింహారెడ్డి, ఆంజనేయులు, అనుపటి రామస్వామి, విద్యుత్ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని క్రిస్టియన్‌పల్లి ఎంవిఎస్ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాల ప్రాంగణంలో పది కోట్ల రూపాయలతోనూతనంగా నిర్మించనున్న బాలికల హాస్టల్ భవనానికి భూమి పూజ చేశారు. ఓబులాయ్పల్లి, పోతన్‌పల్లి ఇందిరమ్మ మాడల్ ఇల్లు ప్రారంభోత్సవం నూతనంగా నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ ,సిసి రోడ్లు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాల్లో ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు గురించి గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వైద్యం భాస్కర్ రాసిన ఇందిరమ్మ థీమ్ సాంగ్ ను ఎమ్మెల్యే గారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ మోహన్ రావు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు పాల్గొన్నారు. మన్యం కొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో 10 లక్షల రూపాయల తో నూతనంగా నిర్మించిన సిసి రోడ్ ను ప్రారంభించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు ఎమ్మెల్యే ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డికి స్వామి వారి శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలు అందించి, వేద ఆశీర్వాదం అందజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రామచంద్రయ్య, మన్యంకొండ నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తహసీల్దార్, ఎంపిడిఓ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను 130 మంది లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ప్రజలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీ ని ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహార్, ఏర్పుల నాగరాజు, ఫైసల్, ఫయాజ్ , అజ్మత్ అలి, జహీర్ , ఖాజా పాషా, రషెద్,అబ్దుల్లా, అష్వాక్, తహసీల్దార్ ఘన్సీరాం పాల్గొన్నారు.

## ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన నిందితులు అరెస్ట్




**గద్వాల మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగం సాధించడం కోసం కేటుగాళ్లు అక్రమ మార్గాన ఫేక్ సర్టిఫికెట్లు సృష్టించి చదవకుండానే చదివినట్లు డిగ్రీ 2017 పట్టా పొంది ప్రభుత్వ వ్యవసాయ శాఖలో ఉద్యోగం సాధించారు కొందరు. వివరాల్లోకి వెళితే జోగులాంబ గద్వాల జిల్లాలో నకిలీ సర్టిఫికెట్ ల ద్వారా సుమారు 5 మంది ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఘాజీపూర్ పట్టణంలో డిప్లమ ఇన్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ ను ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో చదివినట్టు పత్రాలను సృష్టించి ప్రభుత్వ వ్యవసాయ శాఖలో ఏ ఈ ఓ గ్రేడ్ 2 ఉద్యోగం సాధించారు. ఎంచక్కా ఉద్యోగం చేస్తూ ప్రభుత్వ సొమ్ము జీతం పొందుతూ ఉద్యోగంలో స్థిరపడిపోయారు. ఇక నాకిలి సర్టిఫికెట్ల గుట్టు బయటపడదని దర్జాగా ఉండగా సర్టిఫికెట్ల తనిఖీలో భాగంగా ఇంటలిజెంట్ డిపార్ట్మెంట్ పోలీస్ వారు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి కళాశాలకు వెళ్లి విచారించగా అక్కడ ఆ కళాశాలలో డిప్లమో ఇన్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ బ్రాంచ్ లేదని సర్టిఫికెట్లు కూడా ఆ కళాశాలకు సంబంధం లేదని తేలిపోయింది. ఇంటలిజెన్స్ ఇచ్చిన నివేదిక ఆధారంగా సంబంధిత వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సంగీత లక్ష్మి పట్టణ పోలీస్ స్టేషన్లో 15-03-2024 న ఫిర్యాదు చేయడం జరిగింది. నరేష్, జగదీష్, శివశంకర్, రవీందర్, జేరు పూల డాక్య ల పై ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ చేసి నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి ప్రభుత్వాన్ని మోసం చేసిన ఐదు మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి శనివారం ఇద్దరిని అరెస్టు చేయడం జరిగింది. నకిలీ సర్టిఫికెట్లకు కారకుడైన మిర్యాలగూడ ప్రిన్సిపల్ బాలకృష్ణ పై కూడా కేసు నమోదు చేయడం జరిగింది. మిగతా వారిని తొందరలోనే అరెస్టు చేయడం జరుగుతుందని డీఎస్పీ మొగిలయ్య తెలిపాడు. ఆయన వెంట సిఐ టంగుటూరి శ్రీనివాసులు, ఎస్సై కళ్యాణ్ కుమార్,లు పాల్గొన్నారు.

## పామ్ ఆయిల్ తోటలను సాగుచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కోరుకుంటే ఇక్కడి నుంచి తరలించడానికి సైతం వెనూకాడమని హామి ఇచ్చారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా ప్రజలు ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న పామాయిల్ కంపెనీ ఎట్టకేలకు ఈరోజు భూమి పూజ చేసుకోవడం జరిగిందని, త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రీయునిక్ సంస్థను కోరారు. జిల్లాలో ఇది వరకే సాగు చేసిన పంటకు గెలలు కోతకు వస్తున్నాయని, వాటిని కోసిన 24 గంటల్లో అయిల్‌గా మార్చాల్సి ఉంటుందని లేనియెడల అది పనికిరాకుండా పోతుందన్నారు. భారత దేశం వంటనూనెలు, పప్పు దినుసుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వేరుశెనగ హెక్టారులో తీసిన వేరుశెనగ నుండి వంట నూనె 0.4 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అయితే పామాయిల్ గెల నుంచి హెక్టారుకు 4 మెట్రిక్ టన్నుల వంట నూనె ఉత్పత్తి అవుతుందన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డ అని, బడుగు బలహీన వర్గాలు, రైతుల సమస్యలు తన సమస్యలు గా భావించి పరిష్కరిస్తున్నారని అన్నారు. స్థానిక శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సంకిరెడ్డి పల్లిలో పామాయిల్ కంపెనీ ఏర్పాటు వల్ల పర్యావరణ హానికర వ్యర్థాలు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. సహకార సంఘాల అధ్యక్షులు పదవీకాలం మరో 6 నెలలు పొడిగించినందున ధన్యవాదాలు తెలిపారు. భుత్పూర్ అడ్డాకుల మధ్య మరో మార్కెట్ యార్డు మంజూరు చేయాలని, దేవరకద్ర నియోజకవర్గంలో మరో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం ను మంజూరు చేయాలని మంత్రిని కోరారు. మండలాల్లో వ్యవసాయ అధికారులకు కార్యాలయాల కొరత ఉందని వాటిని మంజూరు చేయాలని, రైతులకు వ్యవసాయ పనిముట్లు మంజూరు చేయాలని కోరారు. ఆయిల్ పామ్ కంపెనిలో పనిచేసేందుకు ఈప్రాంత ప్రజలకే ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 1680 మంది రైతులు 5500 ఎకరాల్లో పామాయిల్ సాగు చేస్తున్నారని, త్వరలో 10 వేల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెంచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యానవన శాఖలో సిబ్బంది కొరత ఉందని వాటిని భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మూడు వంతెనల నిర్మాణానికి అనుమతులు తీసుకున్నామని, జిల్లాలో వేరు సెనగ సాగు ఎక్కువగా ఉన్నందున పెద్ద మందడి మండలంలో వేరు శెనగ పరిశోధన కేంద్రం మంజూరు చేయాల్సిందిగా మంత్రిని కోరారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఉద్యాన వన శాఖ మేనేజింగ్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ చైర్మన్ రాఘవ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సైతం మాట్లాడారు.అంతకు ముందు పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఉప వైద్య కేంద్ర భవనం, మోజర్ల గ్రామ పంచాయతీ పరిధిలో రూ. 8.38 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన వ్యవసాయ గోదాముల సముదాయానికి శంఖుస్థాపన చేశారు. అదేవిధంగా పెబ్బరులో రూ. 5.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మరో వ్యవసాయ గోదాము 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగినది, రూ. 44 లక్షల వ్యయంతో వ్యవసాయ కార్యాలయ అదనపు భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. రూ.3.00 కోట్లతో పెబ్బేరులో ఇంతకుముందు కాలిపోయిన మార్కెట్ యార్డు గోదాము పునర్నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం గోపాల్ పేట మండలం బుద్దారం గండి ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామిని దర్శనం చేసుకున్నారు. అక్కడే గోపాల్ పేట మండలం పోల్కేపాడ్ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ యార్డు, ఘనపూర్ మార్కెట్ యార్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అదనపు కలక్టర్ రెవెన్యూ జి . వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, దేవరకద్ర మార్కెట్ యార్డు చైర్మన్ ప్రశాంత్, పి.ఏ.సి.ఎస్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మటన్ మార్కెట్‌ను పరిశీలించిన పుర కమిషనర్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని మటన్ మార్కెట్ ను శనివారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ పరిశీలించారు. వ్యాపారం చేసుకుంటున్నా వ్యాపారస్తులతో కమిషనర్ మాట్లాడుతూ మేకలను, గొర్లను స్లాటర్ హౌస్ లోనే సాబ్ చేసుకోవాలని సూచించారు, మటన్ మార్కెట్ ను శుభ్రంగా ఉంచుకోవాలని మాంసంపైన ఈగలు దోమలు వాలకుండా చూసుకోవాలన్నారు, మేకలను, గొర్లను, వెటర్నరీ డాక్టర్ ధ్రువీకరించిన తర్వాతనే వాటిని విక్రయించాలని ఆదేశించారు, అదేవిధంగా కూరగాయల మార్కెట్లో వ్యాపారస్తులు ఒక క్రమ పద్ధతిలో వరుసగా విక్రయించుకోవాలని పలు సూచనలు చేశారు, రోడ్డును ఆక్రమించుకోకూడదని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని వ్యాపారస్తులకు సూచించారు, ఆయన వెంట పుర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్.** మండల పరిధిలో జంగం రెడ్డి పల్లి గ్రామంలో శనివారం నాడు 3 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజా పాలన ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి వీధిలో మంజూరైన సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.ప్రతి గ్రామంలో కార్యకర్తలు నాయకులు అందరూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుస్మిత. కోస్గి తిరుపతయ్య. కోస్గి వెంకటేష్. బండమీది చెన్నయ్య. గుట్ట రాములు. కోస్గి హనుమంతు. శేఖర్. కృష్ణయ్య. గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ సేవలు పునరుద్ధరించాలి




**వంగూరు మేజర్ న్యూస్.** మండలంలో బిఎస్ఎన్ఎల్ సేవలను పునరుద్ధరించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు టెలికం అడ్వైజరీ పార్లమెంటరీ కమిటీ మెంబర్ పండిత్‌రావు టెలికం మేనేజర్‌కు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన సంగారెడ్డిలో నిర్వహించిన టెలికం అడ్వైజరి కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి మిట్ట సదగోడు మాచినోని పల్లి గ్రామాలతో పాటు చారగొండ మండలంలో నూకల చింత వాడిక ఉప్పునుంతల మండలంలో పెనిమిళ్ళ అయ్యవారి పల్లి పెద్దాపూర్ గ్రామాలలో టవర్స్ ను ఏర్పాటు చేసి బిఎస్ఎన్ఎల్ సేవలను అందించాలన్నారు. దీంతోపాటు దశలవారీగా టెలికం సేవలు లేని గ్రామాలలో బిఎస్ఎన్ఎల్ సేవలను ప్రజలకు అందించడానికి కృషి చేయాలని ఆయన కోరినట్లు తెలిపారు.

## మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ వర్ధంతి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం స్వాతంత్ర సమర యోధులు, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తదితరులు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుడుముల చంద్రకాంత్ రెడ్డి, మైనార్టీ నాయకురాలు రేష్మ బేగం, నాయకులు గోపాల్, సైదులు యాదవ్, పర్షపాకుల శేఖర్, పడకండి వెంకటేష్, దున్న సురేష్, తదితరులు ఉన్నారు.

# బైపాస్ రోడ్డు బాధితులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకుంటాం

### - డిప్యూటీ తహసీల్దార్ విద్యాధరిరెడ్డి



**చారకొండ, మేజర్ న్యూస్:** జడ్చర్ల– కోదాడ జాతీయ రహదారి (167)లో బాగంగా చారకొండ నుంచి మర్రిపల్లి వరకు నిర్మాణం చేపడుతున్న బైపాస్ రోడ్డులో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకొంటామని డిప్యూటీ తహసీల్దార్ విద్యాధరిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని చెర్కుపల్లి చౌరస్తాలో బైపాస్ రోడ్డులో ఇళు కోల్పోయిన బాధితులు చేపట్టిన రిలే నిరహార దీక్షలు శనివారం 12వ రోజుకు చేరుకొన్నాయి. రిలే నిరహార దీక్షలు చేపట్టిన బాధితులకు సీపీఎం మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు డాక్టర్ చిలివేరు శ్రీనివాసులు సంఘీభావం తెలిపారు. దీక్షలు చేపట్టిన శిబిరం వద్దకు డిప్యూటీ తాసిల్దార్ విద్యాధరిరెడ్డి వచ్చి బాధితులతో మాట్లాడారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఇల్లు నిర్మించుకోవడం కోసం అనువైన ప్రభుత్వ భూమిని పరిశీలించామని తెలిపారు. త్వరలోనే బాధితుల ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకుంటామని తెలిపారు. దీక్షను విరమింప చేయాలని బాధితలను డిప్యూటీ తహసిల్దార్ విద్యాధరిరెడ్డి కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ భరత్, బాధితులు సందూరి చిట్టెమ్మ, గుండె అనసూయమ్మ, విజయ, సుమతమ్మ, జెల్ల అలివేల, కవిత, అనిల్, రాజు, గుండె బాలనారి, లావణ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ సహాయాన్ని విద్యార్థులు మరవద్దు

### - విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి - పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్






**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మలబార్ గోల్డ్ సహాయాన్ని విద్యార్థులు మరవద్దని, శ్రద్ధగా చదువుకొని వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ తెలిపారు. శనివారం కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మలబార్ గోల్డ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 173 మంది విద్యార్థులకు 13 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మలబార్ గోల్డ్ ట్రస్ట్ కొండాపూర్ బ్రాంచ్ హెడ్ బిలాన్, అజీత్ హాజరయ్యారు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీలకు గత 4 ఏండ్లగా 36 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడంతో పాటుగా ఈ సంవత్సరం మలబారు గోల్డ్ ట్రస్ట్ ఆద్వర్యంలో 173 మంది విద్యార్థులకు 13 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడాన్ని బాలాజీ సింగ్ ,ఆనంద్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, గోపాల్ రావు, శేఖర్, సుధాకర్, కల్వకుర్తి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వేణు, అధ్యాపకులు సదానందం గౌడ్, రమకాంత్ , పరశురాం, మల్లేష్, బాల్ రాజ్, భీమేశ్, శ్రీనివాస్, జుబేర్ మహబూబ్ అలీ, బిల్కిస్ ఫాతిమా, మల్లికార్జున్, లక్ష్మీ కాంత్ సాగర్ , లక్ష్మయ్య , నర్సింహులు, హైమద్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి పరీక్షలపై ఎస్సీఈఆర్టీ అవగాహన : మండల విద్యాశాఖాధికారి బషీర్ అహ్మద్



**లింగాల,మేజర్ న్యూస్ :** పదోతరగతి పరీక్షలు రాసే విద్యార్థుల కోసం ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి బషీద్ అహ్మద్ అన్నారు. శనివారం ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు టీసాట్లో కార్యక్రమం ప్రసారం అవుతుందని అన్నారు. పాఠశాలలకు సరఫరా చేసిన డిజిటల్ ప్యానల్స్, టీవీలతో పాటు స్మార్ట్ ఫోన్లలో కూడా వీక్షించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. వివిధ సబ్జెక్టుల్లో నిపుణులు విద్యార్థులకు పరీక్షల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు, సూచనలు చేస్తారని అన్నారు. ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు గణితం, 10.30 నుంచి 11.15.వరకు భౌతికశాస్త్రం, 11.15 నుంచి 12 గంటల వరకు జీవశాస్త్రం, 12 నుంచి 12.30 గంటల వరకు ఉర్దూ, 12.30 నుంచి ఒంటి గంట వరకు హిందీ, మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు ఆంగ్లం, 3 నుంచి 4 గంటల వరకు సాంఘికశాస్త్రం, 4 నుంచి 5 గంటల వరకు తెలుగు సబ్జెక్టులో సూచనలు చేస్తారని అన్నారు. నిపుణులు, ఉపాధ్యాయుల సూచనలు, సలహాలను విద్యార్థులు పాటించి పరీక్షల్లో ప్రతిభ కనబర్చాలన్నారు.

కృష్ణా నదిపై కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న లిఫ్ట్ అండ్ బ్యరేజ్ ఎత్తిపోతల పథకం ఆపాలి

# వయోవృద్ధుల సంరక్షణ బాధ్యత కుటుంబ సభ్యులదే



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,మహబూబ్ నగర్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ స్పెషల్ మొబైల్ కోర్టు,మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి మునవర్ హుస్సేన్ ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో నల్సా(నేషనల్ లీగల్ సర్వీసెస్ టు సీనియర్ సిటిజన్స్,స్కీమ్ అండ్ లాస్ రిలేటింగ్ టు ఉమెన్ )పై న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా,స్పెషల్ మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ మునవర్ హుస్సేన్ మాట్లాడుతూ (లీగల్ సర్వీసెస్ టు సీనియర్ సిటిజన్ ఆక్ట్)వయోవృద్ధుల సంరక్షణ చట్టం ద్వారా వారి సంరక్షణ బాధ్యత వారసులదేనని,వయోవృద్ధులైన పెద్దవారిని తమ కొడుకులు మంచిగా చూసుకోకుండా, వారి బాగోగులు పట్టించుకోకుండా,చదవడానికి విదేశాలకు వెళ్ళిపోతున్నారని, కొడుకు కోడలు ఉమ్మడి కుటుంబంలో ఉండటానికి ఇష్టం లేక వయోవృద్ధులైన అత్త మామలను,ఏదో అనాథ ఆశ్రమంలో వదిలి వెళ్ళిపోతున్నారని,వృద్ధుల బాగోగులు చూసుకోకపోతే,వయోవృద్ధుల రక్షణకై కొన్ని హక్కులు, చట్టాలు వచ్చాయని, ఆ చట్టాలపై అవగాహన కల్పించారు, వృద్ధులకు ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించి న్యాయ సహాయం,సలహాలు,సూచనలు పొందవచ్చని తెలిపారు. వచ్చే నెల (మార్చి 8వ,తేదీన) జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించబడుతుందని. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ యోగేశ్వర్ రాజ్ యాదవ్,సీనియర్ న్యాయవాది రవికుమార్ యాదవ్,న్యాయవాది సి.రామకృష్ణ గౌడ్,నవాబుపేట్ ఎస్ఐ విక్రమ్,కొండాపూర్ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రేవ, ఎస్ బి, జోసెఫ్‌కు ఆర్థిక సహాయం : యూత్ చైర్మన్ వగ్గుల విన్సెంట్ అందజేత



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** రెవ. ఎస్. బి, జోసఫ్ పాస్టర్ మరియమ్మ వివాహ వేడుకలకు రూ,5 వేలు యూత్ చైర్మన్ వగ్గుల విన్సెంట్ ఆర్థిక సహాయం 60 వసంతల కృతజ్ఞత వేడుక రెవ. ఎస్. బి.జోసెఫ్ పాస్టర్ మరియమ్మ ఉంద్యాల గ్రామ స్థానిక పాస్టర్ చిన్న చింతకుంట ఫీల్డ్ చైర్మన్ స్థలం ఎమ్మెస్ గార్డెన్ చిన్న చింతకుంట మహబూబ్నగర్ జిల్లా 26 ఫిబ్రవరి 2025 బుధవారం సాయంత్రం 5 గంటలకు జరిగే ఈ కార్యక్రమం కొరకు ఎంబి హేర్మన్ సంఘ చైర్మన్ సంఘము కోరగా సంఘ చైర్మన్ వి సారంగం సెక్రటరీ సూరిబాబు సలహాదారులు వీ నెల్సన్ సైసు కవిరాజ్ వగ్గుల మహేందర్ దైవజనులు సంఘస్తులు వగ్గులవిన్సెంట్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు

## మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీలు అందజేత



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలలో విద్యార్థుల అవసరాల నిమిత్తం శనివారం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు సిమెంట్ బెంచీలు అందజేశారు. ఈ సందర్భంగా కుడుముల చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ మిత్ర ఫౌండేషన్ తరపున కల్వకుర్తి పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఆపదలో ఉన్న పేద ప్రజలకు మిత్ర ఫౌండేషన్ ద్వారా తమవంతుగా ఆదుకుంటున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో చిత్ర ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## భీమ లింగేశ్వర స్వామి కళ్యాణానికి విరాళం : ఉప్పల



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని శివాలయంలో భీమ లింగేశ్వర స్వామి కళ్యాణానికి శనివారం మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చాటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ హైదరాబాదులోని ఆయన నివాసంలో ఒక లక్ష 16 వేల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కళ్యాణానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రికను కమిటీ సభ్యులు ఉప్పలకు అందజేశారు, దేవాలయాల అభివృద్ధికి తన వంతు సాయం ఎల్లప్పుడూ ఉంటుందని ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, ఆలయ కమిటీ సభ్యులు యం, రాజు, మాసుల రాజు, రమేష్ యాదవ్,దేవయ్య, చింతమోనీ రామస్వామి తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందచేత అవనీ శ్రీ



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోకులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని మద్దెల బండ గ్రామంలో శనివారం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు కవి రచయిత అవని శ్రీ చేతుల మీదుగా పరీక్ష సామాగ్రి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు మంచి విజయం సాధించాలని రేపటి భవిష్యత్తును నిర్ణయించే అవకాశం ఈనాటి విద్యార్థుల చేతుల్లో ఉంటుందని అవనిశ్రీ ఆకాంక్షించాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక, ఉపాధ్యాయులు గోవింద్, మునెప్ప, ఈరన్న, మద్దెలబండ వెంకటేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్యాయదవ్‌ను ఘనంగా సన్మానించి దళిత మోర్చా నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ నారాయణపేట జిల్లా నూతన అధ్యక్షుడు సత్య యాదవ్ ను భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా నాయకులు శనివారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ విజయ్ కుమార్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బి కృష్ణ, సీనియర్ నాయకులు ఆశప్ప,భీమ్రాజ్ ,లక్ష్మణ్, ధనరాజ్,ఎస్సీ మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింథటిక్ కెమికల్‌కు అనుమతులు ఇవ్వవద్దు

### - 24న తహసిల్దార్ కార్యాలయం ఎదుట టిఎఫ్‌టియు ధర్నా



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్,** కాలుష్యకారక చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని గత మూడు సంవత్సరాలుగా రైతులు చేస్తున్న ప్రభుత్వాలు ఆ ఉద్యమాన్ని లాఠీచార్జి, అక్రమ కేసులతో జైలు నిర్బంధాలతో అణిచివేశారని టిఎఫ్టియు జిల్లా కార్యదర్శి పి యాదగిరి తెలిపారు .ఆ కంపెనీ లోనే ప్రమాదకరమైన తొమ్మిది రకాల సింథటిక్ కెమికల్స్ ను ఏర్పాటు చేయడం కోసం కంపెనీ యజమాన్యం ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.దీనిని నిరసిస్తూ సింథటిక్ కెమికల్స్ కు అనుమతులు ఇవ్వవద్దని, ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని ఈనెల 24న చిన్నచింతకుంట మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ ధర్నాను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు .కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము అధికారంలోకి వస్తే ఈ కంపెనీ రద్దు చేస్తామని బహిరంగంగానే ప్రకటించి మద్దతు తెలిపిన వాళ్లే ఎమ్మెల్యేలయ్యారని, రద్దు చేయాలని ఉద్యమించిన ప్రజలు, రైతులు రౌడీ షీటర్లగా ఎట్లా అవుతారని స్థానిక ఎమ్మెల్యేలు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రైతు ప్రభుత్వం అని చెబుతూ కోయిల్ సాగర్ నుండి 52 వేల ఎకరాల వ్యవసాయానికి ఇయాల్సిన నీటిని ఇథనాల్ కంపెనీకి ఎట్ల తరలిస్తారని స్థానిక ఎమ్మెల్యేలను ఆయన ప్రశ్నించారు అనంతరం ధర్నాపోస్టర్ ను ఆయన ఆవిష్కరణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిత్తనుర్ ఇథనాల్ కంపెనీ రద్దు పోరాట కమిటీ, టి ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి పి యాదగిరి,యు రామచంద్రయ్య , బండారి మల్లేష్, మధు, బిక్షపతి, అలీసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పడమటి అంజన్న దేవాలయ అభివృద్ధికి ఆలయ అధికారులు కృషి చేయాలి

### - ప్రత్యేక ఆకర్షణగా ఆలయానికి ముఖద్వారం నిర్మాణం చేయాలి



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలో వెలసిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి భక్త బృందం ఆలయ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆలయాన్ని అత్యంత పవిత్రంగా హనుమంతుడిని ఇలవేల్పుగా భావిస్తారని తెలిపారు. కేవలం మఖ్తల్ మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాలలో సైతం స్వామి వారికి భక్తులు ఉన్నారన్న విషయం విదితమే. జాతీయ రహదారి పక్కగా ఉన్న దేవాలయం, ఆలయ ప్రాంగణంలో ఉన్న ఎత్తైన హనుమంతుడి విగ్రహం ఆ రహదారి గుండా ప్రయాణించే ఎందరో ప్రయాణికులకు, భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని అన్నారు. ఇటీవల ఆలయ పరిసరాల్లో జరుగుతున్న స్వల్ప నిర్మాణాలు, వీధి వ్యాపార కేంద్రాల వలన, ప్రత్యేక సందర్భాలలో వేసే బ్యానర్ల వలన ఆలయ ఆవరణ పూర్తిగా మూసివేయబడి భక్తుల దర్శనానికి బాగా ఇబ్బంది కలుగుతుందని అన్నారు. కావునా వాటిని తొలగించి పరిమిత సంఖ్యలో పరిమిత స్థలములోనే క్రయ విక్రయ కేంద్రాల నిర్వహణ జరిగేలా చూడాలని కోరారు. సంగంబండ రోడ్డుకు వెళ్ళే మార్గములో లేదా ఆలయ ప్రాంగణంలో శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయము అనే ముఖద్వారము లేదా బోర్డు సూచిక ను ఏర్పాటు చేయాలనీ మఖ్తల్ వాసులందరి తరపున కోరుతున్నామని తెలిపారు. ఆలయ ఆవరణలో ప్రస్తుతం అన్య మతస్తుల పూజా సామాగ్రి, పూల దుకాణాల నిర్వహణ జరగడం కూడా భక్తుల మనోభావాలకు భంగం కలిగించేలా ఉన్నది. వాటిపై కూడా చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. శనివారం, అమావాస్య, పౌర్ణిమ వంటి ప్రత్యేక దినాల్లో ఆలయ సందర్శన చేసే భక్తుల సంఖ్య ఎక్కువ. ఆ సందర్భంలో వాహన పార్కింగ్ సమస్య వలన కూడా చాలమంది కుటుంబాలతో వచ్చే భక్తులు చిన్నారులు, సీనియర్ సిటిజన్స్ చాల సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షాకాలంలో వచ్చే మురుగు నీటి సమస్య కూడా తీవ్ర ఇబ్బందిని కలుగచేస్తున్నదని ఆ విషయమై ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కార దిశగా ప్రయత్నం చేయాలని వీలైనంత త్వరగా పై సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని ఆలయ ప్రతిష్టను పవిత్రతను కాపాడి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్ని కృష్ణమూర్తి, మహేష్ సాగర్, మంజునాథ్, భీమేష్, వంశీ, నాని, వినయ్, ప్రదీప్, నరసింహ భక్తులు పాల్గొన్నారు.

## ఐజ జాతరలో బండలాగుడు పోటీలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ బింగి దొడ్డి దొడ్డప్ప

### - పాల్గొన్న ఐజ కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులు, ప్రైజ్ దాతలు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామి జాతర సందర్భంగా మొదటిరోజు బండలాగుడు పోటీల కార్యక్రమంలో దేవస్థాన కమిటీ పిలుపు మేరకు బండలాగుడు పోటీల కార్యక్రమానికి హాజరైన అనంతరం పోటీలను ప్రారంభించిన మార్కెట్ యార్డు చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప మాట్లాడుతూ వృషభరాజ్‌ల బలప్రదర్శ పోటీలను నా చేతుల మీదుగా ప్రారంభించడం అనేదినేనుఒక గొప్ప అవకాశం గా భావిస్తున్నాను అన్నారు. మన ఊరిలో ఇలా మన ఊరు మన జాతర జరుపుకోవడం అనేది చాలా సంతోషకరమైన విషయం. ఎన్నో సంవత్సరాలుగా మన ఊరి పెద్దలు, ప్రజలు, అధికారులు జాతరను ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తి చేసుకుంటూ వస్తున్నారని, ఈ సంవత్సరం కూడా అలాగే జరుగుతుంది అని ఆశిస్తున్నారని అన్నారు. బండ లాగుడు పోటీలు అనేది రైతులకు రైతు సంబరం అని ఇలాంటి రైతు సంబరాలు నిర్వహించుకోవడం మన అవకాశంగా మనం భావించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆలయ కమిటీ వారికి సహకరిస్తూ ఆనందంగా బండలాగుడు పోటీలను పూర్తి చేసుకోవాలని అన్నారు.అనంతరం దేవస్థాన కమిటీ వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి సన్మానం చేశారు. అలాగే బండలాగుడు పోటీలను రెండో జత బండలాగుడు పోటీలను నాగర్ దొడ్డి వెంకటరాములు ఎద్దుల యజమానికి సన్మానం చేసి బండలాగుడు పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు షేక్షావల్లి ఆచారి, గ్రంథాలయ మాజీ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి, ఐజ మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్నదేవన్న,అయిజ పట్టణ కాంగ్రేస్ పార్టి అధ్యక్షుడు మాస్టర్ మదుకుమార్,మండల కాంగ్రేస్ పార్టి అధ్యక్షుడు ఉత్తనూర్ జయన్న.సీనియర్ నాయకులు ఆర్ శ్రీధర్ రైతు సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి య.బస్వరాజ్ బుడగ జంగాల అధ్యక్షుడు అశ్వమారప్ప, అఖిలపక్ష కమిటీ ప్రధాన కార్యదర్శి దండోరా ఆంజనేయులు మాదిగ, హరిబాబు, దేవస్థాన కమిటీ సభ్యులు ఉన్నారు.

## అర్ధరాత్రి నిండు గర్భిణీకి రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్ సభ్యుడు ఆనంద్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ప్రాణాపాయ స్థితిలో ఉన్న సాటి గర్భిణీ స్త్రీకి అర్ధరాత్రి ఒకటిన్నర గంటలకు రక్తదానం చేశామని వనపర్తి జిల్లా యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. వివరాల్లోకి వెళితే వనపర్తి జిల్లా శ్రీరాంగాపురం మండలం నాగసాని పల్లి గ్రామానికి చెందిన అఖిల డెలివరీ కోసం జిల్లా ఏరియా హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వడం జరిగింది. రక్తహీనత కారణంగా ఆమెకు బ్లడ్ తక్కువగా ఉంది.వెంటనే అరుదుగా దొరికే బి నెగటివ్ బ్లడ్ ఎక్కించాలి లేకపోతే ఆమె ప్రాణాలకు ప్రమాదం అని డాక్టర్స్ చెప్పడంతో బ్లడ్ కోసం కుటుంబ సభ్యులు ఉమ్మడి పాలమూరు జిల్లా అన్ని బ్లడ్ బ్యాంక్ లలోబ్లడ్ దొరకక స్థానికుల సమాచారం మేరకు కుటుంబ సభ్యులు అర్ధరాత్రి 1:30గంటలకు యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు ను ఆశ్రయించడంతో స్పందించిన యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ కాగితాల మధు ఫౌండేషన్ మెంబెర్ ఆనంద్ కు ఫోన్ చేసి నిండు గర్భిణీ కి బ్లడ్ ఇవ్వాలని అనడంతో స్పందించిన ఆనంద్ మానవత్వం తో నాగర్ కర్నూల్ జిల్లా అరుష్ బ్లడ్ బ్యాంకు లో రాత్రి 1:30 నిముషాల కు రక్తదానం చేసి సాటి మహిళా ప్రాణులకుఅండగా నిలబడడం జరిగింది.కుటుంబ సభ్యులు, ఫౌండేషన్ మెంబెర్స్ కి అభినందనలు తెలిపారు.అనంతరం బ్లడ్ ఏకించి ఆపరేషన్ చేయడంతో పండంటి బాబు పుట్టడంతో సంతోషపడ్డ కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ సేవలు అద్భుతం అని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, మెంబెర్స్ రమేష్, ల్యాబ్ టెక్నీషియన్స్ బసంత్, శ్రీకాంత్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com



# నేటి నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణం సుభాష్ నగర్ కాలనీలోని శ్రీ లక్ష్మి, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ 33వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభ మవుతాయని ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ కల్వ మనోహర్ తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు స్వామివారి ఎదురు కోళ్లు, 24వ తేదీ సోమవారం సాయంత్రం 6 గంటలకు స్వామివారి కళ్యాణం, 25వ తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటలకు స్వామివారి గరుడ సేవా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కల్వ మనోహర్ పేర్కొన్నారు, 33 ఏళ్లుగా నిత్య పూజలతో దీప నైవేద్యాలతో విరజిల్లుతున్న శ్రీ లక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది, పట్టణ, చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకుంటారు, నిత్యం ఈ ఆలయం భక్తులతో రద్దీగా ఉంటుంది, తమ కోరుకున్న కోరికలు స్వామి వారు తీర్చుతారని ఇక్కడి ప్రజల నమ్మకం, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ కల్వ మనోహర్ తెలిపారు, బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది .అందులో భాగంగా కేటి దొడ్డి, ధరూర్, గట్టు మండలాల నుండి 10 పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది. విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ధరూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల అభిప్రాయా లను తెలుసుకొనుటకు కంప్లైంట్స్ బాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధరూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి మరియు ఇన్చార్జి రాఘవేంద్ర ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# ఎస్సై, రామ్ లాల్ నాయక్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్** చిన్న చింతకుంట మండల కేంద్రం పోలీస్ స్టేషన్ లో నూతనంగా విధు లు నిర్వహిస్తున్న ఎస్సై రామ్ లాల్ నాయక్ ను శనివారం చిన్నచింతకుంట మండల అధ్యక్షులు వై నరేందర్ రెడ్డి దేవరకద్ర నియోజకవర్గం మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వగ్గుల విన్సెంట్, గ్రామ ప్రధాన కార్యదర్శి జి ప్రతాప్ జి మల్లేష్ , నర్సింహా రెడ్డి మైబు మద్దూరు మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ గౌడ్ ఎండి షేరి గౌస్ సైసు కవిరాజ్ వగ్గుల మహేందర్ పాల్గొన్నారు

# జిల్లా జైలులో జైలు అదాలత్



**పాలమూరు మేజర్ న్యూస్:** జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో క్యాలెండర్ యాక్టివిటీస్‌లో భాగంగా శనివారం ప్రిన్సిపాల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి కె.మమత రెడ్డి జిల్లా జైలులో జైలు అదాలత్ నిర్వహించినారు. ఈ సందర్భంగా జైలు అదాలత్‌లో మొత్తం (06) కేసులను పరిష్కరించారు. నేరాన్ని ఒప్పుకున్న ఖైదీలకు జైలులో అనుభవించిన కాలాన్ని తీసివేశారు. కొంతకాలం పాటు శిక్షకాలం పూర్తి అయిన తర్వాత విడుదల చేయమని ఉత్తర్వులు ఇచ్చారు. జైలు అదాలత్ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఉప్పధ్యాయ్, విజయ్ కుమార్ దరావత్ ఉదయ్ నాయక్, సయ్యద్ జకీయా సుల్తానా, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మొహమ్మద్ ఉమర్, మల్లరెడ్డి, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్,జైలర్ ఖైదీలు పాల్గొన్నారు.

# క్రీడాకారులు గెలుపు ఓటమి సమానంగా స్వీకరించాలి

## - ప్రీమియర్ లీగ్ సీజన్-1 క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని నోబుల్ స్కూల్ గ్రౌండ్ నందు ఆఖర్ అలీ వీధి యూత్ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ సీజన్ -1 క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించడం జరిగినది. ఎమ్మెల్యే క్రికెట్ ఆడి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగినది. ఎమ్మెల్యే కి నాయకులు గువ్వల గోపాల్, ఎస్‌వీఆర్ రాజు, అన్వర్ క్రీడాకారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేయడం జరిగింది. విద్యతో పాటు క్రీడా రంగాల్లో కూడా నైపుణ్యత కలిగి ఉండాలి. క్రికెట్, కబడ్డీ లో గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడడం జరిగినది. ఇలాగే భవిష్యత్తులో ఇండియా క్రికెట్ టీమ్ కు కూడా సెలెక్ట్ కావాలి అని ఆకాంక్షించారు. క్రీడలు ప్రతి ఒక యువత చదువుతోపాటు క్రీడారంగంలో కూడా నైపుణ్యత కలిగి ఉండాలి. క్రీడల వల్ల శారీరకంగా మానసికంగా దృఢత్వం లభిస్తుంది. వార్డ్ ప్రాంతాల్లో క్రికెట్ క్రీడల్లో కూడా ఎక్కువనే చెబుతున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు క్రికెట్ క్రీడల్లో మంచి ప్రదర్శన ఇచ్చి రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో మంచి క్రీడా ప్రదర్శన వేయాలి మీ వార్డ్, మీ తల్లిదండ్రులకు గద్వాల కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక్క క్రీడాకారులు సోదరు భావంతో కలిసిమెలిసి కీడును ప్రదర్శించాలి అని పేర్కొన్నారు. ఓటమి విజయానికి నాంది పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్ , మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ , మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్స్ మురళి, నాయకులు గువ్వల గోపాల్, ఎస్ వి ఆర్ రాజు, చంద్రశేఖర్, రిజ్వాన్, మోబిన్ , అన్వర్, ఫయాజ్, వీరేష్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# క్రీడలు శరీరధారుఢ్యానికి దోహదపడతాయి -భోగేశ్వరులు మున్సిపల్ కమిషనర్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** క్రీడలు శరీర దారుఢ్యానికి దోహదపడి మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తాయని నారాయణపేట మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు అన్నారు. స్థానిక మినీ స్టేడియం మైదానంలో కర్ణ ఫ్రెండ్స్ లోకల్ బాయ్స్ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ పోటీలు శనివారం ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర రావు హాజరు అయి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మానసిక ఉల్లాసాన్ని కల్పించుకునేందుకు క్రీడలలో పాల్గొని ఆటలు ఆడాలని అప్పుడే వారి శరీర దారుఢ్యం పెరిగి మానసిక ఉల్లాసం కలుగుతుందని ఆయన అన్నారు. ఇలాంటి క్రీడలకు యువత విద్యార్థి దశ నుండే ప్రోత్సహిస్తే ఎన్నో బహుమతులను సాధించవచ్చు అని ఆయన అన్నారు. అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ క్రికెట్ పోటీలలో యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యాన్ని చూపిస్తున్నారని వారికి అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ టోర్నీ లో మొత్తం 7 జట్లు తల పడనున్నాయి అని ఇట్టి లీగ్ ను7 రోజుల పాటు అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ తో పాటు క్రీడాకారులు పట్టణ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంప్లెక్స్ సమావేశాలు ఉపాధ్యాయుల్లో జిజ్ఞాసను కల్గిస్తాయి : మండల విద్యాధికారి అనిల్ గౌడ్



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని శనివారము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి అనిల్ గౌడ్ అధ్యక్షతన కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ కాంప్లెక్స్ సమావేశంలో మండల విద్యాధికారి అనిల్ గౌడ్ మాట్లాడుతూ ప్రతినెల జరిగే కాంప్లెక్స్ సమావేశాల్లో 50% ఉపాధ్యాయులు శనివారం మిగితా 50% ఉపాధ్యాయులు సోమవారం రోజు హాజరు కావాలని పేర్కొన్నారు. ఈ కాంప్లెక్స్ సమావేశాలవల్ల ఉపాధ్యాయులకు కొత్త కొత్త విషయాలు తెలుస్తాయని, వారిలో జిజ్ఞాసను కలిగిస్తాయని పేర్కొన్నారు.ప్రతి పాఠశాలలో ఆపార్ త్వరగా పూర్తి చేయాలని, అపార్ ద్వారా విద్యార్థుల సమగ్ర విషయాలు పొందుపచవచ్చని పేర్కొన్నారు.అనతరం మక్తల్ మండలంలో బెస్ట్ ప్రాక్టీస్ స్కూల్స్, టీచర్ల గురించి వివరిస్తూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామస్తుల సహకారం తీసుకుని పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, పరీక్షలు దగ్గర్లో ఉన్నదున విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరు కాకుండా చూసుకోవాలని కోరడం జరిగింది. ఈ సమావేశంలో కర్నే, జక్లేర్ కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ , చంద్రకళ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదవడం,రాయడం,చతుర్విధ ప్రక్రియలు రావాలని విద్యార్థులు ఏ విషయాల్లో వెనుకబడుతున్నాడో తెలుసుకుని వారికి అనుగుణంగా బోధన చేయాలని ,ప్రతి పాఠశాల ఉపాద్యాయులు గోల్ సెట్టింగ్ అనుగుణంగా నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది .

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవ సంబురాలు




**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల వార్షికోత్సవ సంబరాలు ప్రిన్సిపాల్ రామి రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యావేత్త నాంపల్లి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, కళాశాల అభివృద్ధి కమిటీ అద్యక్షులు సుధాకర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శార్వాణి హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సురెంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రిన్సిపాల్ రామిరెడ్డి ఆద్వర్యంలో కళాశాల విద్యార్థులు చక్కటి ప్రతిభ పాఠవాలు కనపరుస్తూ ముందుకు సాగుతున్నారని సురేందర్ రెడ్డి పేర్కొన్నారు, సీనియర్ లెక్చరర్ సదానంద గౌడ్, అధ్యాపకులు అంకితభావంతో పనిచేస్తున్నారని సుధాకర్ అన్నారు, కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వింటుంటే ఆనందంగా ఉందన్నారు, సాంస్కృతి, జానపద, దేశభక్తి భావంతో కూడిన ఆట పాటలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు, కళాశాల టాపర్స్‌కు, ఆటలపోటిల్లో విజేతలకు బహుమతులు అందజేశారు,ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాముడు, రమాకాంత్, బాలరాజు, భీమేష్, మల్లేష్ ,శ్రీనివాస్, బాలయ్య, జుబేర్, బిల్కిస్ బేగం, లక్ష్మయ్య ,సంతోష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలు,మధ్య తరగతి ప్రజలు రైతులకు ఉపయోగపడే విధంగా కేంద్ర బడ్జెట్

## - బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బడ్జెట్ పైన చాయ్ పే చర్చ



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:**భారత ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేదలు, మధ్య తరగతి ప్రజలకు ,రైతులకు ఉద్యోగస్తులకు ఎంతో మేలు చేసే బడ్జెట్ పైన చాయ్ పే చర్చ కార్యక్రమాన్ని అచ్చంపేట పట్టణంలోని లింగాల చౌరస్తాలోని నాగదేవి టీ స్టాల్ వద్ద నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు మండికారి బాలాజీ .ధర్మానాయక్ మాట్లాడుతూ మధ్యతరగతి వ్యాపారస్తులు ఉద్యోగులకు 12 లక్షల వరకు ఆస్తిపన్ను మినహాయింపు ఇవ్వడం జరిగింది అంతేకాకుండా చిరు వ్యాపారస్తులు వ్యక్తిగత రుణ సదుపాయం పొందవచ్చని తెలిపారు కిసాన్ క్రెడిట్ కార్డ్ కింద రైతులు 5 లక్షల వరకు రుణ సదుపాయం పొందవచ్చు అని గుర్తు చేశారు యావత్ ప్రపంచమంతా మోడీ పాలనను కొనియాడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన మంత్రి మోడీ బీసీ కాదని మాట్లాడుతూ అమలు కానీ హామీల వైపు ప్రజల దృష్టిమల్లకుంట చేయడం సిగ్గుచేటని అన్నారు కార్యక్రమ%శీ%లో రాష్ట్ర జిల్లా నాయకులు మంగ్య నాయక్. రేనయ్య. మల్లయ్య మండికారి బాలాజీ , అచ్చంపేట నగర బడ్జెట్ ప్రచారకర్తలు పాపిశెట్టి రాములు ,బండారు. రామచంద్రయ్య. రవికుమార్ భాస్కర్ వెంకటేష్ సైదులు.శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సోల్ సదస్సులో పాల్గొన్న శివకుమార్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఢిల్లీలోని భారత మండపంలో స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్ షిప్ (సోల్) నిర్వహిస్తున్న సదస్సులో ముఖ్య అతిథులుగా భారత ప్రధాని నరేంద్ర మోడీ మరియు భూటాన్ ప్రధాని త్సేరింగ్ తొంగ్గే, పాల్గొన్న సదస్సులో కల్వకుర్తి ప్రాంతానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షులు జి, శివకుమార్ కు అవకాశం దక్కింది. ఈ సదస్సులో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ దేశానికి ప్రతి రంగంలో ప్రపంచ స్థాయి శక్తి సామర్థ్యాలు ఉన్న నాయకులు అవసరం ఉందని, భారత ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రపంచ స్థాయి పరిష్కారం చూపగల సత్తా ఈ సదస్సుకు ఉందని తెలిపారు. 2రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో అనేక మంది వక్తలతో కలిసి సందేశం వినే అవకాశం దక్కిందని శివ కుమార్ తెలిపారు. అనంతరం సోల్ ఇంచార్జి డైరెక్టర్ సౌరబ్ జోహారి చేతుల మీదగా శివ కుమార్ కు ప్రశంసపత్రం అందజేశారు. శివకుమార్ ను కల్వకుర్తి పట్టణవాసులు అభినందించారు.

## కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మృతి భౌతిక దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే, జిఎంఆర్



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్,** కౌకుంట్ల మండలం లోని అప్పంపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కుమ్మరి నరసింహులు భౌతిక దేహానికి దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అంద చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమ్మరి నర్సింలు మృతి చెందడం చాలా బాధాకరం, ఆయన కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

## విద్యుత్ షాక్ గురైన యువకుడికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్‌న్యూస్**: గోపాలపేట మండల కేంద్రానికి చెందిన దాసరి పాండు విద్యుత్ షాక్ గురై గాయాలు కావడంతో ఎస్వి ఎస్ మహబూబ్నగర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువకుడిని కర్రెల స్వప్న భాస్కర్ పరామర్శించి మెరుగైన వైద్యం కోసం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు పరామర్శించిన వారిలో రాజేష్ గౌడ్ చంద్రమౌళి తదితరులున్నారు

## అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** మండలంలోని అగ్రహారం పొట్లపల్లి గ్రామంలో ఎర్రోళ్ల గీత (35) గుండెపోటుతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చులకు తక్షణ సహాయం ఐదు వేల రూపాయలు యువసేన సభ్యుల ద్వారా అందించారు.

## భక్త మార్కండేయ ఆలయంలో శ్రీశైలం వెళుతున్న శివ స్వాములకు అన్నదానం.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయ ఆవరణలో శ్రీశైలం కు పాదయాత్రగా వెళ్తున్న శివస్వాములకు శనివారం పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం, ఫలదానం ఏర్పాటుచేశారు. పద్మశాలి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శివునికి పూజలు చేసిన శివస్వాములకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షురాలు దాసపత్రి శకుంతల మాట్లాడుతూ గత పన్నెండు సంవత్సరాలుగా శివ స్వాములకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దాసుపత్రి శకుంతల, వనం గీత, పులిజాల కళ్యాణి, గంజి నిర్మల, కోట ప్రశాంతి,ఇమ్మడి రాజేశ్వరి, వర్కాల బాలకిష్టమ్మ, దాసు జంగమ్మ, మాకం పద్మ, కర్నాటి బాలమణి, క్యామ పద్మ, ఎల్లికంటి సావిత్రి పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మారుమోగిన కల్వకుర్తి పట్టణం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని గచ్చు బావి వద్ద గ ుం ర ు స్వా వి ం ం ా వ ం ం ా జు ఆధ్వర్యంలో శివ స్వాముల ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో శివ స్వాములు భక్తులు హాజరయ్యారు, శివనామ స్మరణతో కల్వకుర్తి పట్టణం మారుమోగింది, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుడుముల చంద్రకాంత్ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో శివ స్వాములు, యువ నాయకులు పడకండి వెంకటేష్, దున్న సురేష్, భక్తులు తదితరులు ఉన్నారు.

## నారాయణపేట డిపో నుండి శ్రీశైలంకు ప్రత్యేక బస్సులు



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలకు మహాశివరాత్రి సందర్భంగా నారాయణపేట నుండి శ్రీశైలం కు ప్రత్యేక బస్సులు నేటి నుండి 27 వరకు భక్తుల సౌకర్యార్థం నడపబడునని డిపో మేనేజర్ లావణ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శివ భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవలని బస్సులు బయలుదేరు వేళలు నేడు ఒక్క బస్సు నారాయణ పేట నుండి 10:00 గంటలకు బయలుదేరుతుంది 24న సోమవారం శ్రీశైలం నుండి ఉదయం నాలుగు గంటలకు బయలుదేరి నారాయణపేటకు 11:30 కు చేరుతుంది 24, 25 తేదిన 3 బస్సులు 6:00 ,8:00, 10:00 గంటలకు అలాగే 26 తేదిన మహాశివరాత్రి రోజు 15 బస్సులు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2:00 ప్రత్యేక బస్సులు నడపబడునని తెలిపారు.

## శ్రీశైలం వెళ్లే పాదయాత్ర శివ స్వాములకు ఫలధానం ఏర్పాటు



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణానికి చెందిన శివ సన్నిధి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీశైలం వెళ్లే పాదయాత్ర స్వాములకు పండ్లు, మంచినీరు, మందులు, విశ్రాంతి వసతి ఏర్పాటు చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని వటవర్లపల్లి గ్రామానికి ఐదు కిలోమీటర్ల దూరంలో గత 13 సంవత్సరాలుగా శివసందిని సేవాసమితి శ్రీశైలం వెళ్లే భక్తులకు వివిధ రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాల నుంచి సుదూర ప్రాంతాల నుండి భక్తులు వందల కిలోమీటర్ల పాదయాత్ర చేసి శ్రీశైలం వెళ్లి శివయ్యను దర్శనం చేసుకోవడం ఇక్కడ ఆనవాయితీ. అలాగే స్వాములు పాదయాత్రగా రోడ్డు మార్గంలో అడవిలో బయలుదేరేటప్పుడు కనీసం త్రాగడానికి నీరు కూడా లభించదు శివ సన్నిధి సేవా సమితి వారు మొబైల్ వాహనాల ద్వారా పాదయాత్ర స్వాములకు పండ్లు మంచినీరు మందులు దోమల పెంట వరకు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో శివ సన్నిధి సేవాసమితి సభ్యులు కపిలవాయి సురేష్, మహేందర్ రెడ్డి, రవీందర్ గౌడ్, జ్ఞానేష్, వెంకటేష్, కిషన్ రావు, ఋషికేష్ తదితరులు పాల్గొన్నారు

## పురుగుల మందు తాగి యువకుడు మృతి

**నవాబుపేట్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని చౌదూర్ గ్రామానికి చెందిన చాకలి కృష్ణయ్య(22)అనే యువకుడు జీవితంపై విరక్తితో పురుగుల మందు తాగి మృతి చెందినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం చౌదూర్ గ్రామానికి చెందిన చాకలి పకీరయ్య,చిన్న కుమారుడు చాకలి కృష్ణయ్య వృత్తి వ్యవసాయం గత 2సంవత్సరాల నుండి రెండు కాళ్లకు బ్లడ్ ఇన్ఫెక్షన్ వల్ల బాధపడుతున్నాడు,గత 3నెలల క్రితం ఒక కాళ్లుకు హైదరాబాద్ ప్రభుత్వ గాంధీ ఆసుపత్రిలో ఆపరేషన్ చేశారు,మరో 6నెలల తర్వాత రెండవ కాళ్లుకు ఆపరేషన్ చేస్తామని డాక్టర్లు చెప్పారు,ఈనెల 20వ,తేదీన కాళ్ల నొప్పుల బాధ భరించలేక జీవితంపై విరక్తితో కృష్ణయ్య ఏదో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఉండగా కుటుంబ సభ్యులు మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లగా,ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మరణించినట్లు కృష్ణయ్య తండ్రి పకిరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని,దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## జిల్లా అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన అన్నా సాగర్ గ్రామయువకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్:** నారాయణ పేట జిల్లా బీజేపీ నూతన అధ్యక్షులు సత్య యాదవ్ ను శనివారం రోజు అన్నాసాగర్ గ్రామానికి చెందిన యువకులు జిల్లా కేంద్రంలోని నూతన అధ్యక్షులుగా నియమితులైన సంధర్భంగా శాలువాతో సన్మానించి మర్యాపూర్వకంగా కలవడం జరిగింది. అన్నాసాగర్ లో త్వరలో జరగబోయే శ్రీశ్రీశ్రీ పోతురాజు స్వామి దేవస్థాన నిర్మాణ కార్యక్రమంలో బాగంగా తనవంతు సహాయం అందించాలని కోరడమైనది. అందుకు సత్య యాదవ్ సానుకూలంగా స్పందించి మంచి కార్యక్రమం చేపట్టారని అభినందించారు. వేలా మంది భక్తుల కోరిక నెరవేరాలని అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో మెన్స్ రైట్స్ అసోసియేషన్ ఫౌండర్ మోహన్ రాజ్, భీమప్ప, అంజయ్య, సురేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ హితంగా మెలుగుతామని విద్యార్థుల ప్రతిజ్ఞ




**కోస్గి మేజర్‌న్యూస్:** పర్యావరణ సమస్యలను గుర్తించి అప్రమత్తంగా ఉందామని, అందుకు తగ్గినట్లు ఆచరణ కూడా ఆరంబిద్దామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచ ఆలోచన దినోత్సవ పురస్కరించుకొని కోస్గి మండలం మీర్జాపూర్ ఉన్నత పాఠశాలలో శనివారం పర్యావరణ సంక్షోభం - నివారణ అనే అంశం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల యంగ్ ఎర్త్ లీడర్ సమన్వయకర్త వార్ల మల్లేశం మాట్లాడుతూ సమాజాన్ని సుస్థిరాభివృద్ధి బాటలో నడిపేందుకు నవతర నాయకత్వం అవసరమని యువ పుడమి నాయకులు ఇందుకు సిద్ధం కావాలని సూచించారు. విస్తృతంగా అవగాహన పెంచడంతోపాటు ఆచరణ ప్రారంభించడం ద్వారా మార్పు తీసుకరావొచ్చని అన్నారు. విశ్వంలో జీవుల నివసించడానికి కేవలం భూగోళం మాత్రమే అనుకూలంగా ఉందని అభివృద్ధి పేరిట కొనసాగుతున్న మానవ చర్యలు పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయని అన్నారు. ప్రకృతి సమతుల్యత లోపించి జీవవైవిధ్యం వైవిధ్యానికి నష్టం జరిగితే ఆహారపు గొలుసులో మార్పులు ఏర్పడి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని గుర్తు చేశారు. ఆలోచిద్దాం ఆచరిద్దాం అనే నినాదం పేరిట పాఠశాల యంగ్ ఎర్త్ లీడర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ జీవన విధానాలపై చర్చా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రామిరెడ్డి ఉపాధ్యాయులు సిద్దిరాములు, త్రిగుణాకర శాస్త్రి, భీమయ్య, అహ్మద్ పాషా, మల్లయ్య, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడిని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డి.కె. భరతసింహ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గుండె పోటు తో మృతి చెందిన బుడ్డ చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డి.కె. భరతసింహ రెడ్డి వీరి వెంట ధరూర్ మండల నాయకులు కుర్వ కిష్టన్న ,నర్సన్ దొడ్డి కృష్ణ రెడ్డి, కుమ్మరి శ్రీను ,లక్ష్మన్న, భాస్కర్ రెడ్డి ,చిరు ,సుధాకర్ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కల్వకుర్తిలో ఎమ్మెల్యే పర్యటన

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నేడు కల్వకుర్తిలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పర్యటించనున్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా మధ్యాహ్నం 12 గంటలకు పట్టణంలోని హరి హర టౌన్ షిప్ వద్ద నిర్వహించే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు, పార్టీ నాయకులు, గిరిజన సంఘం నాయకులు హాజరు కాలనీ కోరారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి ఎమ్మెల్యే



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మార్లబీడు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించిన జరిగినది. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో అభివృద్ధి కోసం ప్రత్యేకమైన దృష్టి పెట్టడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు రాష్ట్రంలోని ప్రతి గ్రామాల్లో అభివృద్ధి చెందాలని గ్రామాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణంలో పూర్తిచేయాలని ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టడం జరిగినది.భవిష్యత్తులో గ్రామాలను మరింత అభివృద్ధి చేసే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. త్వరలో రోడ్డు నిర్మాణం పూర్తి చేసే ప్రజలకు అందుబాటులో తీసుకొని రావాలి తెలిపారు. కార్యక్రమంలో ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ , మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీరాములు, రాఘవేంద్ర రెడ్డి, డి.వైస్ రామన్న, ఆనంద్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి,చంద్రశేఖర్ మహబూబ్, హనుమంతు రెడ్డి, సురేష్ నాయక్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఎంపి డీకే అరుణను మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్యన్న



**నారాయఅణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పాలమూరు ఎంపి డీకే అరుణను నూతనంగా ఎన్నికైన నారాయణ పేట జిల్లా బీజేపీ అధ్యక్షడు సత్యయదవ్ కలిసి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు అనంతరం పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ సత్య యాదవ్ ను సన్మానించారు ఈ సందర్భంగా ఎన్నికైన నూతన బిజెపి అధ్యక్షుడు సత్యాయాద్ వ్ మాట్లాడుతూ తనపై పార్టీ పెద్దలు ఉంచిన భాద్యతలను తప్పకుండా నెర వేరుస్తామన్నారు అంతేకాకుండా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల గ్రామ గ్రామన పార్టీ బలోపేతానికి ఆవిరాళంగా కష్టపడి పనిచేస్తామని అయన అన్నారు కార్యక్రమంలో బిజెపి మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రతంగ్ పండు రెడ్డి పార్టీ పెద్దలు పాల్గొన్నారు

## బేటీ బచావో బేటి పడావో పై అవగాహన



**కృష్ణ మేజర్ న్యూస్ :** బేటీ బచావో బేటి పడావో కార్యక్రమంపై శనివారం మండలంలోని కున్సి జడ్పీ హైస్కూల్‌లో జెండర్ స్పెషలిస్టులు నరసింహ రాజు, అనిత విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు బాల్యవివాహాలు, ఆడపిల్లల సంరక్షణపై అవగాహన కల్పించారు. దేశంలో బాల్య వివాహాల గణాంకాలలో నారాయణ పేట జిల్లా ప్రథమ స్థానం ఉండడం దురదృష్టకరమని అందరూ సమిష్టి కృషితో అవగాహన కల్పించి బాల్య వివాహాలను అరికట్టాలని పేర్కొన్నారు. బాలికలకు జీవించే హక్కు, చదువుకునే హక్కు ఉందన్ని ముఖ్యంగా తల్లిదండ్రులు బాల్య వివాహాల పట్ల అవగాహన కల్గి ఉండాలన్నారు. అనంతరం బాల్య వివాహాల వలన కలిగే అనర్థాల గురించి , పలు టోల్ ఫ్రీ నెంబర్ లకు1098, 100 సంప్రదించాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్,స్పెషల్ ఆఫీసర్ అరుణ ,ఉపాధ్యాయ బృందం నరేందర్ ,నర్సింహులు ,భారతి, నాగేష్, చంద్రకళ, సుస్మిత,పంచాయతీ సెక్రెటరీ స్వామినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ యూనిక్ ఆయిల్ కంపెనీ వల్ల పర్యావరణానికి హాని కలగకుండా చర్యలు తీసుకోవాలి

### - దేవరకద్ర నియోజకవర్గంలో పదివేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం అవసరం - ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి







**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం సంకిరెడ్డి పల్లి గ్రామంలో ఫ్రీ యూనిక్ సంస్థ ఏర్పాటు చేస్తున్న ఫామ్ ఆయిల్ పరిశ్రమకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటుచేసిన రైతుల బహిరంగ సభలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో సంకిరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేయబోతున్న పామాయిల్ కంపెనీ ఏర్పాటు వల్ల పర్యావరణ హానికర వ్యర్థాలు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. సహకార సంఘాల అధ్యక్షులు పదవీకాలం మరో 6 నెలలు పొడిగించినందున ధన్యవాదాలు తెలిపారు. భూత్పూర్ అడ్డాకుల మధ్య మరో మార్కెట్ యార్డు మంజూరు చేయాలని, దేవరకద్ర నియోజకవర్గంలో మరో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం ను మంజూరు చేయాలని మంత్రిని కోరారు. మండలాల్లో వ్యవసాయ అధికారులకు కార్యాలయాల కొరత ఉందని వాటిని మంజూరు చేయాలని, రైతులకు వ్యవసాయ పనిముట్లు మంజూరు చేయాలని కోరారు. ఆయిల్ పామ్ కంపెనిలో పనిచేసేందుకు ఈప్రాంత ప్రజలకే ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఉద్యాన వన శాఖ మేనేజింగ్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ చైర్మన్ రాఘవ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సైతం మాట్లాడారు అదనపు కలక్టర్ రెవెన్యూ జి . వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం , వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, దేవరకద్ర మార్కెట్ యార్డు చైర్మన్ ప్రశాంత్, పి. ఏ.సి.ఎస్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అస్వస్థత పై విచారణ

### - ఎన్ఎంఐఎంఎస్ యూనివర్శిటీల వైస్ చాన్స్‌లర్ మీన చింతమనేని



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** తమ యూనివర్సిటీ విద్యార్థుల అస్వస్థత పై ప్రత్యేక కమిటీ వేసి విచారణ నిర్వహిస్తున్నామని, ఎలా జరిగింది ? ఎందుకు జరిగింది ? అనే విషయాలను విచారణ అనంతరం వెల్లడిస్తామని ఎన్ఎంఐఎంఎస్ యూనివర్సిటీల వైస్ చాన్స్ లర్ మీన చింతమనేని అన్నారు. నుండలంలోని పోలేపల్లి సెజ్ లోని యూనివర్సిటీలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 20న 27 మంది విద్యార్థులు అస్వస్థత కు గురయ్యారని, ముందుగా నలుగురు విద్యార్థులు కొంత అస్వస్థతకు గురై యూనివర్సిటి డీఆర్ సుహేష్ కుమార్ కు సమాచారం ఇచ్చారని తెలిపారు. మద్యాహ్నం నాటికి ఆ సంఖ్య 27కు చేరిందన్నారు. అప్పటికి యూనివర్సిటీలోని తమ డాక్టర్, నర్సులు ప్రాథమిక చికిత్స అందించారని, ఆసుపత్రికి తరలించాలని అనుకునే లోపే స్థానిక ఎమ్మెల్యే అక్కడికి చేరుకుని చేసిన సూచనల మేరకు హుటాహుటిన అస్వస్థతకు గురైన విద్యార్థులు అందరిని ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించామన్నారు. ఈ ఘటనతో విద్యార్థులు ఎవరికి నష్టం జరగకూడదు అన్న ఉద్దేశంతో లా పరీక్ష వాయిదా వేశామని తెలిపారు. ముఖ్యంగా అస్వస్థతకు గురైన విద్యార్థుల్లో లా విద్యార్థులే అధికంగా ఉన్నారని, పరీక్షలంటే పత్తిడికి గురై వచ్చిన మాస్ హిస్టీరియా ఎందుకు కారణమై ఉంటుందని తాము ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు తెలిపారు. అంతేగాక ఈనెల 19న ఓ విద్యార్థి జన్మదిన వేడుకలు జరిగాయని, అందులో పాల్గొన్న వారు ఎక్కువగా అస్వస్థతకు గురైనట్లు భావిస్తున్నామన్నారు. ఇలాంటి ఘటసలు మళ్లీ జరగకుండా అన్నివిధాలుగా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఘటనలో అస్వస్థతకు గురైన విద్యార్థులందరిని ఆస్పత్రినుంచి డిశ్చార్జ్ చేశారని, కొందరిని మాత్రం అబ్జర్వేషన్ లో ఉంచాలని వైద్యులు సూచించారన్నారు. విద్యార్థులు మాత్రం ఆస్పత్రిలో ఉండటానికి ఇష్టపడటం లేదన్నారు. అందుకే వారిపట్ల అన్ని విధాలుగా కేర్ తీసుకుంటున్నామన్నారు. తమ 6 యూనివర్సిటీల్లో ఎక్కడా ఇలాంటి ఘటనలు చోటు చేసుకోలేదని, ఇదే ప్రథమమన్నారు. అందుకే విచారణ కమిటి వేశామని పూర్తి నివేదిక వచ్చాక ఘటనకు గల కారణాలు విశ్లేషిస్తామన్నారు. ఈ సమావేశంలో డా. అభిషేక్ రంజన్, డీఆర్ డా.మహేష్ కుమార్, డా. అశ్వినిదేశ్ పాండ్లే పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎంఈఓ పి మురళీకృష్ణ



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్** మార్చి నెలలో జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్ష ల సందర్భంగా జిల్లా విద్యాధికారి ఆదేశానుసారంగా శనివారము మండలంలోని వడ్డేమాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నచింతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాలను మండల విద్యాధికారి పి మురళీకృష్ణ పరిశీలించారు ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు మౌలిక వసతులు విద్యుత్తు, త్రాగునీరు ఫర్నిచర్ తదితర సౌకర్యాల గురించి ఆయా పాఠశాల జిహెచ్ఎంలను అడిగి వివరాలను మండల విద్యాధికారి పి మురళీకృష్ణ అడిగి తెలుసుకున్నారు. ఎంఈఓ వెంట లాల్ కోట ఉపాధ్యాయులు గంగయ్య వడ్డేమాన్ సిసి కుంట జిహెచ్ఎంలు ఉన్నారు

## విజయవంతమైన కంటి వైద్య శిబిరం



**మల్దకల్ మెజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. గద్వాల శుభకర హాస్పిటల్ వారిచే నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి డాక్టర్ రవికుమార్, డాక్టర్ లావణ్య కంటి రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా వందమంది కంటి రోగులను పరీక్షించి మందులు అందజేశారు. అంతకుముందు శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు వారికి స్వామివారి శేష వస్త్రం, చరిత్ర పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టి శంకర్, బాబురావు, మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర రావు, పద్మా రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు, వ్యవస్థాపక అధ్యక్షులు మనసాని నాగరాజు,తాటికుంట వెంకటేష్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మరికల్, ధన్వాడ, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757